RBI/2016-17/133

DCM (Plg). No.1280/10.27.00/2016-17 నవంబర్ 15, 2016

ద ఛైర్మన్/మేనేజింగ్ డైరెక్టర్/చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,

ప్రభుత్వ రంగ బ్యాంకులు/ప్రైవేట్ రంగ బ్యాంకులు/ విదేశీ బ్యాంకులు/

స్థానిక గ్రామీణ బ్యాంకులు/పట్టణ సహకార బ్యాంకులు/రాష్ట్ర సహకార బ్యాంకులు

డియర్ సర్,

**SBNల కొరకు బ్యాంకులకు వచ్చే కస్టమర్ల వేలిపై చెరిగిపోని ఇంకు గుర్తును పెట్టే విషయంలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (SOP)**

దయచేసి పైన పేర్కొన్న అంశానికి సంబంధించి మేము నవంబర్ 08, 2016న జారీ చేసిన సర్క్యులర్ నెం.DCM (Plg) No.1226/10.27.00/2016-17ను గమనించగలరు. వివిధ వర్గాల నుంచి అందిన అభిప్రాయాలను ను అనుసరించి స్పెసిఫైడ్ బ్యాంకు నోట్ల (SBN) మార్పిడి విషయంలో ఒక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (SOP) ను అనుసరించాల్సిన అవసరాన్ని గుర్తించడం జరిగింది. తదనుగుణంగా బ్యాంకులు ఈ క్రింది చర్యలను తీసుకోవలసినదిగా కోరడమైనది:

1. SBNలను మార్చుకొనే విషయంలో సంబంధిత బ్యాంకు శాఖలు లేదా పోస్ట్ ఆఫీసులు కస్టమర్ యొక్క కుడి చేతి చూపుడు వేలుపై అతను/ఆమె పాత కరెన్సీ నోట్లను ఒకసారే మార్చుకొన్నాడని గుర్తించడానికి చెరిగిపోని ఇంకు గుర్తును పెట్టాలి.

2. ఈ చెరిగిపోని ఇంకును ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (IBA) బ్యాంకుల సమన్వయం మరియు భారతీయ రిజర్వ్ బ్యాంక్ తో సంప్రదింపుల అనంతరం బ్యాంకులు/పోస్ట్ ఆఫీసులకు సరఫరా చేస్తారు.

3. మొదట ఈ విధానాన్ని మెట్రో నగరాలలో ప్రారంభించి, క్రమంగా దానిని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తారు.

4. ప్రతి బ్యాంకు శాఖకు నల్లని చెరిగిపోని 5ఎంఎల్ ఇంకు బాటిళ్లను సరఫరా చేస్తారు. ఇంకుతో గుర్తు పెట్టడానికి వీలుగా ఆ బాటిల్ మూతలోనే బ్రష్ కూడా ఉంటుంది.
5. బ్యాంకు క్యాషియర్ లేదా బ్యాంకు అనుమతించిన ఏ అధికారి అయినా కస్టమర్ కు నోట్లను ఇస్తున్న సందర్భంగా ఆ చెరిగిపోని ఇంకుతో వారి వేలిపై గుర్తు పెడతారు. ఈ క్రమంలో కొన్ని సెకెండ్లు గడిచిపోయి, ఇంకు ఎండిపోయి, ఆ ఇంకు గుర్తును తొలగించడం నివారించబడుతుంది.
6. ఎడమ చేతి చూపుడు వేలు లేదా వేరే వేలిపై తొలగించడానికి వీలులేని ఇంకు గుర్తు ఉంటే వాటి కారణంగా పాత నోట్ల మార్పిడికి నిరాకరించరాదు.

మీ విశ్వసనీయులు,

(పి.విజయ కుమార్)
చీఫ్ జనరల్ మేనేజర్